దామోదరం సంజీవయ్యకు నివాళులర్పించిన మంత్రి సురేష్

విశాలాంధ్ర-మార్కాపురం : తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్యకు మంత్రి ఆదిమూలపు సురేష్ నివాళి అర్పించారు. ఆయన వర్ధంతిని పురస్కరించుకొని మార్కాపురంలోని జార్జి గెస్ట్ హౌస్‌లో సంజీవయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. 38 సంవత్సరాల చిన్న వయసులోనే ముఖ్యమంత్రి అయిన ఘనత ఆయనకే దక్కిందని మంత్రి సురేష్ కొనియాడారు. తొలిసారి ముఖ్యమంత్రిగా పదవిని చేపట్టిన దళిత వ్యక్తి అని ప్రశాంశించారు. ఆయనతో పాటు త్రిపురాంతకం ఎంపిపి సుబ్బారెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుశీల పిచ్చయ్య, పెద్దారవీడు కన్వీనర్ కృష్ణారెడ్డి, చీమకుర్తి జడ్పీటీసీ వేమా శ్రీనివాసరావు, మార్కాపురం ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు దారివేముల బాబీ పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

స్టేట్ ర్యాంకర్ జస్వంత్‌ను అభినందించిన వెంకాయమ్మ

విశాలాంధ్ర-దర్శి : దర్శి ఉన్నత పాఠశాలలో 10వ తరగతి అభ్యసించిన ఊరి బిండి అజయ్ జస్వంత్ 597/600 మార్కులు సాధించి రాష్ట్రంలోనే మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థిగా నిలిచారు. ఆదివారం జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ మాజీ శాసనసభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డిలు ఉన్నత పాఠశాలలో విద్యార్థిని తల్లిదండ్రులను అభినందించారు ఈ సందర్భంగా కేక్ ను కట్ చేసి విద్యార్థినికి శుభాకాంక్షలు తెలిపారు కరస్పాండెంట్ రమణారెడ్డి ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది బూచేపల్లి అభిమానులు విద్యార్థి జస్వంత్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

యూపీఐ మోసాలపై అప్రమత్తం

జిల్లా ఎస్పీ మల్లిక గర్గ్

విశాలాంధ్ర-ఒంగోలు : ఫోన్ పే, గూగుల్ పే, పేటియం మొదలైన యూపిఐ యాప్ ల ద్వారా డిజిటల్ చెల్లింపుల సమయాల్లో జరిగే మోసాలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ మల్లిక గర్గ్ సూచించారు. ప్రస్తుత సాంకేతిక యుగంలో డిజిటల్ పేమెంట్లు చేయుటకు యూపిఐ యూజర్ల సంఖ్య భారీగా పెరిగిందని, దాంతో సైబర్ మోసగాళ్ళ వివిధ మార్గాల ద్వారా మీ డబ్బులు దోచుకుంటారని, కాబట్టి ప్రజలు యూపీఐ మోసాల పట్ల చాల అవగాహన కల్గి ఉండటం వలన ఆ మోసాలకు గురికాకుండా ఉండవచ్చని తెలిపారు. ప్రజలు ఫోన్ నుండి నగదు చెల్లింపులు చేసే సమయంలో ఏ మాత్రం జాగ్రత్తగా లేకపోయినా మీ అకౌంట్‌లో ఉన్న నగదు మోసగాళ్ల చేతుల్లోకి వెళ్లిపోతుందని, యూపీఐ మోసాల్లో ఎక్కువగా పిన్ మోసాలు జరుగుతుంటాయని, నేరగాళ్లు పేటీఎం, గూగుల్ పే ఫోన్ పే మరియు ఇతర యూపీఐల ద్వారా డబ్బుల కోసం అభ్యర్ధన పంపడం, కెవైసీ లేదా మీ ఖాతా అప్‌డేషన్ పేరుతో మీ యుపిఐ పిన్‌ను చెప్పమని అడుగుతారని, తద్వారా మీ బ్యాంక్ అకౌంట్, ఆధార్, పాన్ నంబర్‌తో సహా మొత్తం డేటాతో యూజర్ బ్యాంక్ ఖాతా నుంచి నేరుగా నగదును కాజేస్తారని తెలిపారు. ఏదైనా యూపీఐ యాప్ లేదా ఇతర పేమెంట్స్ యాప్స్ గూగుల్ ప్లే స్టోర్/యాపిల్ స్టోర్ నుంచి మాత్రమే డౌన్‌లోడ్ చేసుకోవాలి. గుర్తు తెలియని వారి నుంచి వెరిఫైకాని లింక్‌లపై క్లిక్ చెయ్యడం ద్వారా అప్లికేషన్స్‌ను ఆండ్రాయిడ్ అప్లికేషన్ ప్యాకేజీ ఫైల్స్ డౌన్‌లోడ్ చేసుకోవద్దు. వెరిఫైకాని లింక్‌లపై క్లిక్ చెయ్యడం ద్వారా గానీ, గుర్తు తెలియని వారి నుంచి వచ్చే అప్లికేషన్స్‌ను డౌన్‌లోడ్ చేసుకోవద్దు. యూపీఐ యాప్స్ డౌన్లోడ్/ఇన్స్టాల్ చేసుకునే సమయంలో ఏమైనా అనుమతులు కోరితే జాగ్రత్తగా ఉండాలి. మీ ఖాతాలో ఎలాంటి అనాథరైజ్డ్ చర్యలు జరగకుండా మీ ఈ-మెయిల్ ఐడీతో రిజిస్టర్ చేసుకోండి. అలాగే రెగ్యులర్‌గా మీ అకౌంట్‌ను చెక్ చేసుకోండి. యూపీఐ యాప్స్‌కు శక్తివంతమైన స్క్రీన్ లాక్‌ను ఏర్పాటు చేయడం మంచిది. మొబైల్ నెంబర్లను పాస్వర్డ్‌గా ఉపయోగించకండి, ఎందుకంటే వాటిని సులభంగా హ్యాక్ చేసే అవకాశం ఉంది. మీరు ఎవరైనా వ్యాపారికి పేమెంట్ చేస్తున్నట్లయితే యుపిఐ ఐడిని స్కాన్ చేసే సమ యంలో వ్యాపారిని ఒకటికి రెండుసార్లు నిర్ధారణ చేసుకోవడం చాలా ఉత్తమం. మీకు తెలిసిన వ్యక్తి నుంచి రిక్వెస్ట్ మనీ ఆప్షన్ ద్వారా డబ్బులు ట్రాన్స్ఫర్ చేయాలనే విజ్ఞప్తి వస్తే వ్యక్తిగతంగా వారికి ఒకసారి ఫోన్ చేసి నిర్ధారించుకోండి. తెలియని వారి నుండి మనీ రిక్వెస్ట్ వస్తే స్పందించకండి. ప్రతి నెలకి ఒకసారి మీ పిన్ నెంబర్‌లను మార్చుకోవటం మంచిది. ఒకవేళ మీ పిన్ బహిర్గతమైందని మీకు అనుమానం వస్తే, వెంటనే దాన్ని మార్చుకోవడం మంచిది.ఆధార్ బయోమెట్రిక్‌ను యుఐడి ఎఆర్ యం.ఆధార్ మొబైల్ అప్లికేషన్ ద్వారా లాగ్ చేసుకోవటం మంచిది. ఆయా యూపీఐ పేమెంట్స్ యాప్స్ భారీగా ఆఫర్లను ఇస్తున్నాయని చెప్పి ఒకటి, రెండు కంటే ఎక్కువ యూపీఐ యాప్స్ వాడడం మంచింది కాదు. యూపీఐ యాప్స్‌ను ఎప్పటికప్పుడు తాజా వెర్షన్‌కి అప్‌గ్రేడ్ చేయడంతో మీ యూపీఐ ఖాతాలను సురక్షితంగా ఉండొచ్చు. మీ కాంటాక్ట్ మరియు యూపీఐ సమాచారాన్ని సోషల్ మీడియా లేదా వెబ్‌సైట్‌లలో ఎప్పుడూ పోస్ట్ చేయవద్దని, మోసగాళ్లు మీ పోస్ట్‌లను చూసి మిమ్మల్ని మోసం చేసే అవకాశం ఉంటుందన్నారు.మీ ఫోన్‌ను ఎక్కడైనా పోగొట్టుకుంటే సిమ్ కార్డును బ్లాక్ చేయించి, ఫోన్లో మీరు లాగిన్ అయిన అకౌంట్ల నుంచి వెబ్‌లో లాగ్ ఔట్ అవ్వండి. మీకు తెలియకుండా ట్రాన్సాక్షన్ జరిగినట్లు తెలిస్తే వెంటనే బ్యాంకుకు తెలియజేయండి. ప్రజలు యుపిఐ మోసానికి గురయినప్పుడు ఆ లావాదేవీ యొక్క స్క్రీన్‌షాట్ తీసి ఉంచాలని, దాన్ని బ్యాంకు అధికారులకు లేదా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని లేదా సైబర్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కు కాల్ చెయ్యాలని లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ తెలిపారు.

'వెలిగొండ' ప్రాజెక్ట్ సొరంగ మార్గాలను పరిశీలించిన మంత్రి సురేష్

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ సొరంగం మార్గంలోకి వర్షపు నీరు రావడంతో ఆదివారం రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ రెండు సొరంగ మార్గాలను పరిశీలించారు. మండలంలోని కొత్తూరు గ్రామం వద్దగల పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టును సందర్శించిన రాష్ట్ర పురపాలక మరియు పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి, ఆదిమూలపు సురేష్, మార్గాలు పరిశీలించి, అక్కడి ఇంజనీరింగ్ అధికారులతో, విషయం అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ మూడవ తేదీ నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వెలుగొండ ప్రాజెక్టు టెన్నల్-1, టే న్నేల్-2 కృష్ణానదిలోని కొల్లం వాగు నుండి 18 కిలోమీటర్ల మేర ప్రయాణించి సుమారు 15 అడుగుల మేర ఐదు మీటర్ల వరకు వర్షపు నీరు వెలుగొండ ప్రాజెక్టు వద్ద నిలిచిపోవడంతో ఇప్పటికీ 9 మోటార్ల ద్వారా వర్షపు నీటిని వెలుపలికి వదులుతున్నట్లు తెలియజేశారు, వెలుగొండ ప్రాజెక్ట్ ఇంజనీర్లు, గుత్తే దారులతో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. మూడో తేదీ నుండి నల్లమల అటవీ ప్రాంతంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా టెన్నల్ -1, టెన్నల్ -2కు సొరంగ మార్గాల గుండా వర్షపునీరు వెలుగొండ ప్రాజెక్టు కాలవల్లో చేరిందని నీటి ఉధృతికి సొరంగ మార్గంలోని లోకో రైలు పట్టాలు, యంత్రాలు నీటి మునిగి నీటిలో మునిగిపోయాయని, విద్యుత్ కు అంతరాయం కలగటం వల్ల తాత్కాలికంగా పనులు ఆగిపోయాయని తెలియజేశారు, వెలుగొండ ప్రాజెక్ట్ ఇంజనీర్లకు విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా చూసి వర్షపు నీటిని మొత్తాన్ని మోటార్ల ద్వారా రేపు సాయంత్రానికి పూర్తిచేయాలని తెలియజేశారు. పనులు త్వరితగతిన ప్రారంభించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ గంట వెంకట రమణారెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు షేక్ అబ్దుల్ మజీద్, అమ్మిరెడ్డి రామిరెడ్డి, గంట గురువారెడ్డి, గంటవానిపల్లి సర్పంచ్ భర్త వెంకటేశ్వర్‌రెడ్డి, వెలుగొండ ప్రాజెక్టు సీఈ మురళీనాథ్‌రెడ్డి, ఎస్సీ అబుతాలిం, జెఈలు అనుదీప్, నారాయణ, మెగా పీవో రాంబాబు,, ఇంజనీర్లు గుత్తేదారులు తదితరులు పాల్గొన్నారు,

ఘనంగా వైస్ ఎంపీపీ ప్రభంజన వెంకటరెడ్డి పెళ్లిరోజు వేడుకలు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : సీఎస్‌పురం మండలం వైస్ ఎంపీపీ భూమిరెడ్డి ప్రభంజన వెంకటరెడ్డి 24వ పెళ్లిరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం బెంగుళూరులోని బెలందూర్ తన నివాసంలో మిత్రుల సమక్షంలో పెళ్లిరోజు సందర్భంగా కేక్‌ను కట్‌చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ భూమిరెడ్డి ప్రభంజన వెంకటరెడ్డికి మిత్రులు, సన్నిహితులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పెళ్లిరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించి శుభాకాంక్షలు తెలిపారు. పాలుగుళ్ల వెంకటరెడ్డి, సమ్మన రమణయ్య, ముత్యాల రవిచంద్ర, ఇర్రి క్రిష్ణారెడ్డి, అక్కి శ్రీనివాసరెడ్డి, దుగ్గయ్య, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డిలు శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు.

రైతులు సుభిక్షంగా ఉండాలి

జడ్పీ చైర్‌పర్సన్ వెంకాయమ్మ

విశాలాంధ్ర-ముండ్లమూరు : శ్రీ ధ్వజ, శిఖర కలశ, ఆంజనేయ, లక్ష్మణ సహిత, శ్రీ సీతారామచంద్ర స్వామి నూతన విగ్రహ ప్రతిష్ఠ కుంభాభిషేక స్వామి ఆశీస్సులతో ప్రజలు రైతులు సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి నూతన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని ఉమామహేశ్వర పురం అగ్రహారం గ్రామంలో ఆది వారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ జగనన్న పాలనలో రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధి చెందుతుందన్నారు. ఆయన పాలనలో సకాలంలో వర్షాలు పడి పంటలు బాగా పండి రైతులు అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా ఉన్నారన్నారు. గ్రామస్తులు ఐక్యంగా రాజకీయాలకు కులమతాలకు అతీతంగా ఒక తాటిపై నిలవడం సంతోషకరమన్నారు. ముందుగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డిలకు గ్రామస్తులు స్వాగతం పలుకుతూ దేవాలయం వద్దకు తీసుకువెళ్లారు. పూజారులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బంకా రమణమ్మ నాగిరెడ్డి, పసుపు గళ్ళు మాజీ సర్పంచ్ చింతా శ్రీనివాస్ రెడ్డి, జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షులు మేకల వెంకటేశ్వర రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు ఇరుగుల కొండారెడ్డి, పసుపు గళ్ళువైస్ సర్పంచ్ బిజ్జం జ్యోతి కృష్ణారెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు అబ్బని అంజిరెడ్డి, వైసిపి మండల యువ నాయకులు మందలపు అశోక్, గూడాల సుబ్బారెడ్డి, ఆదర్శ పాఠశాల చైర్మన్ బిజ్జం సుబ్బారెడ్డి, ఉలగల్లు మాజీ సర్పంచి గొంది వెంకట అప్పారెడ్డి,

రాష్ట్రంలో అందరికీ సంక్షేమ పథకాలు : మంత్రి సురేష్

విశాలాంధ్ర-పెద్దారవీడు : రాష్ట్రంలో ప్రజాస్వామ్య విలువలను కాపాడుకుంటూ అందరికీ సంక్షేమ పథకాలు అందేలా సుపరి పాలన చేస్తున్న ఘనత వైయస్ జగన్మోహన్‌రెడ్డి దని రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ కొని యాడారు. ఆదివారం పెద్దారవీడు మండలం తోకపల్లి గ్రామ సచివా లయంలో గడపగడపకు కార్యక్రమం నిర్వహిం చారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాలతో జరిగే లబ్ధి ప్రజలకు వివరించారు. పలు సమస్యలను అధికారులతో మాట్లాడి అక్కడికక్కడే పరిష్కరించారు. ఆయన మాట్లాడుతూ విప్లవత్మక నిర్ణయాలతో వలంటీర్ వ్యవస్థను ప్రవేశపెట్టి విజయవంతంగా సీఎం పథకాలను అమలు చేస్తున్నారని సంక్షేమం అభివృద్ధిని రెండు కళ్లగా భావించి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కరోనా కష్టకాలంలో కూడా పాలన సజావుగా ముందుకు తీసుకెళ్లారని అన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ పాలిరెడ్డి క్రిష్ణారెడ్డి, జెడ్పీటీసీ ఏరువ చలమ రెడ్డి,ఎంపీపీ బెజవాడ పెద్ద గురవయ్య,సర్పంచ్ జిల్లెల మల్లీశ్వరి, డివిజన్ అభివృద్ధి అధికారి సాయి కుమార్, ఇంఛార్జిఎంపిడిఓ నాసర్ రెడ్డి,ఇంఛార్జి తహశీల్దార్ వేణుగోపాల్ రావు,ఎలక్ట్రికల్ ఏఈ రమేష్,హౌసింగ్ ఏఈ శ్రావ్య, ఏపీఎం శ్రీనివాసులు, ఏపీఓ సాంబశివయ్య, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, సర్పంచులు బెజవాడ నాగరాజు, ముల రమణరెడ్డి, బెజవాడ ఆదం, మండల సోషల్ మీడియా కన్వీనర్ శౌంరి నాగార్జునరెడ్డి, వైసీపీ నాయకులు రామచంద్ర యాదవ్, మేకల కశయ్య యాదవ్, ఉప్పలపాటి పెద్ద కశయ్య, జిల్లెల గాలిరెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా ఖాదర్ బాషా జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-పామూరు : మండలం వైసిపి సచివాలయాల కన్వీనర్ షేక్ ఖాదర్ బాషా జన్మదిన వేడుకలు ఆదివారం స్థానిక వైసిపి కార్యాలయంలో వైసీపీ మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గంగసాని హుస్సేన్‌రెడ్డి కేక్ కట్ చేసి ఖాదర్ భాషకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో వివేకా విద్య సంస్థ కరస్పాండెంట్ కల్లూరి రామిరెడ్డి, వైస్ ఎంపీపీ షేక్ రషీద్, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, గట్ల విజయభాస్కర్‌రెడ్డి, తదితరులు ఖాదర్ బాషాకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

గడపగడపకి సంక్షేమ ఫలాలు : ఎమ్మెల్యే బుర్రా

విశాలాంధ్ర-పీసీపల్లి : పెదచెర్లోపల్లి మండల పరిధిలోని పెదఇర్లపాడు గ్రామ సచివాలయపరిధిలోని దేశిరెడ్డిపల్లి, కోదండరామపురం గ్రామాలలో ఆదివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కనిగిరి శాసన సభ్యులు టిటిడి పాలక మండలి సభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్ పాల్గొని మాట్లాడుతూ గడపగడపకు సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అనంతరం గడపగడపకు వెళ్లి ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందుతున్న తీరుపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చెరుకూరి సతీష్ కుమార్ మండలం కన్వీనర్ గోపవరపు బొర్రారెడ్డి, సచివాలయం కన్వీనర్ శీలం సుదర్శనం, ఎంపీపీ అత్యాల జఫన్య, జెడ్పీటీసీ పెద్దిరెడ్డి లక్ష్మీకాంతం ఓకే రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ పోలు జయరామిరెడ్డి ఎంపీటీసీలు మైలా రమణమ్మ సర్పంచ్లు బాలసాని మోహన్ పోలం లక్ష్మీ దేవి ,యూత్ అధ్యక్షులు మేకల మాల్యాద్రి మండల నాయకులు చెన్నారెడ్డి ఓంకారం, ఉండెల వెంగళరెడ్డి ఆలూరి కొండారెడ్డి, పరుచూరి రమేష్, బొమ్ము దత్తాత్రేయ రెడ్డి, డబ్బుగొట్ల మహేష్, మడతల ఓబుల్ రెడ్డి,అలవల నరసింహారెడ్డి, పోలం గోవిందయ్య, గుర్రం మాల్యాద్రి కోటయ్య, తమ్మినేని నాగార్జున, ముప్పూరి వెంకటేశ్వర్లు, సారెడ్డి నాగార్జున, శివరాం, బ్రహ్మారెడ్డి, జానకిరెడ్డి, రోశిరెడ్డి, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మాతృమూర్తికి నిలువుటద్దం డాక్టర్ ఆర్.విజయలక్ష్మి

విశాలాంధ్ర-ఒంగోలు : మాతృమూర్తికి ప్రత్యక్ష నిదర్శనం డాక్టర్ ఆర్.విజయలక్ష్మి అని ఆమె సమాజానికి అందించిన సేవలు మరువరానివని పలువురు ప్రముఖులు కొనియాడారు. ఆదివారం నాడు మాతృదినోత్సవాన్ని పురస్కరించుకొని కీర్తిశేషులు విజయలక్ష్మిని స్మరించుకొంటూ కరవది రాధాకృష్ణ నర్సింగ్ హోమ్ నందు డాక్టర్ విజయలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన సభలో వారు పాల్గొని ప్రసంగించారు. ఈ సభకు మాస్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు జి.శివాజీ అధ్యక్షత వహించారు.మాతృమూర్తిగా, వైద్యురాలికా డాక్టర్ ఆర్ విజయలక్ష్మి ఎందరో పేదలకు సహాయం అందించారని గ్రామ సర్పంచ్ కోటేశ్వరరావు ప్రశంసించారు. ఎంపీటీసీ మన్నే శ్రీనివాసు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో మహిళా వైద్యురాలుగా డాక్టర్ విజయలక్ష్మి పేద ప్రజల హృదయాలను గెలుచుకున్నారు. మాజీ సొసైటీ అధ్యక్షులు పి. వెంకట్రామయ్య మాట్లాడుతూ తక్కువ ఫీజుతో మెరుగైన వైద్య సేవలు అందించుటయే కాకుండా సుమారుగా అరువేల కాన్పులను సురక్షితంగా చేసి ఎంతో మంది పేదలకు విద్యను అందించిన ఆమె ఈ తరం వారికి ఆదర్శం అన్నారు. వివేకానంద విద్యా విహార్ కరస్పాండెంట్ ఎన్ వివిఎస్ రఘు ప్రదీప్ మాట్లాడుతూ అటు కుటుంబాల్లో తల్లిగా, ఇటు వైద్యురాలుగా డాక్టర్ విజయలక్ష్మి సమాజానికి అందించిన సేవలను కొనియాడారు. డివిహెచ్ఎస్ రాష్ట్ర కార్యదర్శి సుబ్బారావు మాట్లాడుతూ ఆమె ఎందరో పేద మహిళలకు కాన్పులు చేసి ప్రాణదానం చేశారని, పేదలకు సహాయం చేయడంలో ఎప్పుడూ వెనకడుగు వేయలేదని ప్రశంశించారు. డాక్టర్ ఆర్ వి ఎస్ మల్లికార్జున రావు మాట్లాడుతూ భార్యగా వైద్యురాలుగా ఆమె కుటుంబానికి సమాజానికి చేసిన సేవలను కొనియాడారు. సభలో ముందుగా డాక్టర్ రేవూరి రాధాకృష్ణయ్య దంపతులకు డాక్టర్ విజయలక్ష్మికి అతిథులు ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు తదుపరి అతిథుల చేతులమీదులుగా కొంతమంది మహిళలకు ఉచితంగా చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్ ప్రసన్న లక్ష్మి గ్రామస్తులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

గ్రంథాలయంలో చదవడం నాకిష్టం

విశాలాంధ్ర-టంగుటూరు : స్థానిక శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయం నిర్వాహకుడు గుమ్మడి వర్ధన రాజు ఆధ్వర్యములో చదవటం నాకిష్టం కార్యక్రమమం ఆదివారం నిర్వహించారు. గ్రంథ పాలకులు మాట్లాడుతూ మే నెల 8వ తేదీ నుండి జూన్ నెల 11వ తేదీ వరకు మండల కేంద్రమైన టంగుటూరులోని ప్రభుత్వ గ్రంథాలయం నందు ఉదయం 8-00 గంటల నుండి మధ్యాహ్నం 12-00 గంటల వరకు వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కథలు, కథనాలు, సృజనాత్మక నృత్యాలు మొదల గునవి నేర్పించి పిల్లలకు వేసవి శిక్షణలు ఇప్పించబడుతుందని కావున మీ పిల్లలను ప్రతిరోజూ గ్రంథాలయానికి పంపాలని కోరారు.

వధూవరులను ఆశీర్వదించిన పీడీసీసీ బ్యాంకు చైర్మన్

విశాలాంధ్ర-టంగుటూరు : టంగుటూరు మండలం కారుమంచి గ్రామంలోని .అంబేద్కర్ నగర్ నందు జరిగిన గాలి వారి వివాహ వేడుకల్లో పీడీసీసీ బ్యాంకు చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట కారుమంచి గ్రామ నాయకులు నీరుకొండ సింగయ్య టంగుటూరు నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఏసీబీ టోల్‌ఫ్రీ పత్రాలు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిని అరికట్టేందుకు ప్రభుత్వం 14400 టోల్ ఫ్రీ నంబర్ తీసుకువచ్చిన నేపథ్యంలో ఏసీబీ అధికారులు ప్రజల్లోకి తీసు కెళ్లేందుకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు.ప్రజలకు అవగాహన కల్పించేలా నంబర్‌తో కూడిన గోడపత్రాలను మండల పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలు వద్ద ఆదివారం ఏసీబీ అధికారులు అంటించారు.ఎంపీడీవో, తహసీల్దార్, హౌసింగ్, వ్యవసాయ శాఖ, పోలీస్ స్టేషన్ ఉపాధి హామీ కార్యాలయం, వెలుగు కార్యాలయాల వద్ద ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ కరపత్రాలు అంటించారు.

పిడుగుపాటుకు గొర్రెల మృతి

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని నల్లగుంట్ల గ్రామ సమీపంలోని తంబళ్లపల్లె క్రాస్ రోడ్డు వద్ద ఆదివారం పడిన పిడుగుపాటుకు మూడు గొర్రెలు మృతి చెందాయి. తంబళ్లపల్లె గ్రామానికి చెందిన ఆడి రైతు గొర్రెలను మేపుకోటానికి బయటకు తీసుకుని వచ్చిన క్రమంలో పిడుగుపాటుకు గొర్రెల మృతి చెందాయి. వీటి విలువ రూ.70000 విలువ చేస్తున్నట్లుగా గొర్రెల యజమాని తెలిపారు. తమకు జీవనాధారమైన గొర్రెలు మృతి చెందడంతో రైతు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నాడు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

విశాలాంధ్ర-బేస్తవారిపేట : మండలంలోని ఖాజీపురం బస్టాండ్ సమీపంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు గాయాల పాలయ్యారు. వివరాల్లోకి వెళితే గంటాపురం గ్రామానికి చెందిన పగ్గాల శివాంజనేయులు, లక్కనబోయిన నాగేశ్వర్ రావు, చిత్తలూరి నారాయణలు కొత్తపల్లి గ్రామంలో బేల్దారి పనులు ముగించుకొని ద్విచక్రవాహనంపై తిరిగి స్వగ్రామానికి వస్తుండగా ఖాజీపురం గ్రామ సమీపంలోకి రాగానే ఎదురుగా వస్తున్న బొలేరా వాహనం ఢీకొట్టింది. దీంతో ద్విచక్రవాహనంపై వున్న ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను వైద్య చికిత్స నిమిత్తం కంభం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

నల్లబోతుల వివాహ వేడుకల్లో ముత్తుముల

విశాలాంధ్ర-కంభం : కంభం మండలం జంగం గుంట్ల గ్రామంలో నల్లబోతుల చిన్న పుల్లయ్య శ్రీమతి వెంకట లక్ష్మమ్మ కుమారుడు గురువయ్య, కాశీశ్వరీల వివాహ మహోత్సవ కార్యక్రమానికి గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేశారు. స్థానిక జంగంగుంట్ల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్తలపై దాడులు చేస్తే సహించం

- రైల్వే లైన్, నింజ్జ్, ట్రిబుల్ ఐటీని విస్మరించిన వైసీపీ పాలకులు
- టీడీపీతోనే అభివృద్ధి సాధ్యం
- మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్‌చార్జి 'ఉగ్ర'

విశాలాంధ్ర-పామూరు : వైసిపి ప్రభుత్వ నాలుగేళ్ల పాలనలో అభివృద్ధి శూన్యమని, సైకో పాలన అంతమై సైకిల్ పాలన వస్తేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని కనిగిరి మాజీ శాసనసభ్యులు టిడిపి ఇన్చార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పడమర కట్టకిందపల్లి పంచాయతీ పరిధిలో పారిశ్రామికవేత్త యారవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిం చారు. ముందుగా వగ్గంపల్లి లో యారవ శ్రీనివాసులు, పువ్వాడి వెంకటేశ్వర్లు, బొల్లా నరసింహారావు నాయకత్వంలో వందలాదిమంది టిడిపి కార్యకర్తలు ఉగ్ర నరసింహా రెడ్డికి స్వాగతం పలికి పడమర కట్టకిందపల్లి వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. సభలో ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ సంక్షేమ మాటున కోట్లాది రూపాయలు దోచుకుని దాచుకోవడం తప్ప పాలకులకు అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదన్నారు. వెనుకబడిన కనిగిరి ప్రాంత అభివృద్ధికి దోహదపడే వెలుగొండ ప్రాజెక్ట్ ,నింజ్, రైల్వే లైను, ట్రిబుల్ ఐటీ ని పాలకులు విస్మరించారని ఉగ్ర నరసింహారెడ్డి విమర్శించారు. అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి పై దృష్టి సారించారని, అధికారం లేకపోయినా పది సంవత్సరాల నుండి ప్రజల్లోనే తిరుగుతున్నానని, చేతనైనంతవరకు ప్రజలకు సేవ చేయడమే నా లక్ష్యంమన్నరు. అధికార దాహంతో ప్రశ్నించే టీడిపి కార్యకర్తలు, నాయకులు పై దాడులకు దిగితే ప్రతి చర్య తప్పదని హెచ్చరించారు. యారవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో పలువురు బీసీ, ఎస్సీ కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరిన వారికి ఉగ్ర నరసింహా రెడ్డి కండవలు కప్పి సాదరముగా ఆహ్వానించారు.

రాజన్న భోజనశాలను సందర్శించిన మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి

విశాలాంధ్ర-గిద్దలూరు : ఆదివారం నెల్లూరు మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి వ్యక్తిగత పనులపై అర్ధవీడు మండలం వెళ్లి తిరిగి వెళ్తూ మధ్యలో మూడు సంవత్సరాలుగా కొనసాగుతున్న గిద్దలూరులోని రాజన్న భోజనశాలను సందర్శించి విషయాలను అడిగి తెలుసుకుని కామూరి రమణారెడ్డిని అభినందించారు. అదేవిదంగా నియోజకవర్గ రాజకీయ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఒంగోలు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బేస్తవారి పేట ఎంపీపీ ఓసూరారెడ్డి, బ్రాహ్మణపల్లి వైసీపీ నాయకులు రాంనారాయణ రెడ్డి, అల్లినగరం వైసిపి నాయకులు అక్కి పుల్లారెడ్డి, తదితర వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

కొమరోలుకు విచ్చేసిన మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలులో ఆదివారం నెల్లూరు మాజీ ఎంపీ మేకపాటి రాజ మోహన్‌రెడ్డి అకస్మాత్తుగా ప్రత్యక్షమయ్యారు. నెల్లూరు నుంచి ఒంగోలుకి వెళ్తున్న క్రమంలో వైసిపి నాయకులు కామూరి రమణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. కొమరోలు మండలం బ్రాహ్మణపల్లికి విచ్చేసిన ఆయనకు శాలువా పూలమాలతో కామూరి రమణారెడ్డి సన్మానించారు. తర్వాత నాయకులతో కలిసి అల్పాహారం తీసుకున్న ఆయన నియోజకవర్గ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో బేస్తవారిపేట ఎంపీపీ ఓసూరారెడ్డి, బ్రాహ్మణపల్లి వైసీపీ నాయకులు రాంనారాయణరెడ్డి, అల్లినగరం వైసిపి నాయకులు అక్కి పుల్లారెడ్డి, తదితర వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని పలు గ్రామాల వద్ద ఉన్న వాగులలో ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను పూరిమెట్ల వద్ద ఆదివారం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇసుక ట్రాక్టర్ కు సంబంధించి ఎటువంటి అనుమతులు లేకపోవడంతో ఇసుకను అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించి ట్రాక్టర్ ను స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణ కు తరలించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ ఎల్ సంపత్ కుమార్ మాట్లాడుతూ వాగుల వద్ద ఎవరైనా రాత్రులు ఇసుకను అక్రమంగా తరలిస్తూ పట్టుబడితే జైలుకు వెళ్లడం తప్పదు అన్నారు. కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. స్వాధీనం చేసుకున్న ట్రాక్టర్కు పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ఘనంగా 'అల్లూరి' వర్ధంతి

విశాలాంధ్ర-ఒంగోలు : మన్యం విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 99వ వర్ధంతిని స్థానిక మల్లయ్యలింగం భవన్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏ. ఐ. యస్. ఫ్ మాజీ జాతీయ కార్యదర్శి గుజ్జల ఈశ్వరయ్య అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏ. ఐ. వై. ఫ్ రాష్ట్ర అధ్యక్ష్య కార్యదర్శులు ఎన్ లెనిన్‌బాబు, పి రాజేంద్రబాబు, సహాయ కార్యదర్శి సుబ్బారావు, జిల్లా కార్యదర్శి ఆర్ కరుణానిధి, ఎఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ లక్ష్మారెడ్డి,గులాం హుస్సేన్, పురిణి రవి, తేల నరశింహ, ఈసా సీతారామయ్య తదితరులు పాల్గొని అల్లూరికి నివాళులు అర్పించారు.

ఏపీ బులియన్, సిల్వర్, డైమండ్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం

విశాలాంధ్ర-ఒంగోలు : ఆంధ్రప్రదేశ్ బులియన్, గోల్ సిల్వర్, డైమండ్ మరియ్ను అసోసియేషన్ వారి నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార మహోత్సవము ఒంగోలు ఎవన్ సంక్షన్ హాలు నందు, ఒంగోలు గోల్డ్, సిల్వర్, డైమండ్ మరియ్యు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మాజీమంత్రి ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలినేని మాట్లాడుతూ ఆర్యవైశ్యు లందరు నా ఆత్మీయులని ఎవరికి ఏ సహాయం కావాలన్నా అందు బాటులో ఉంటానని తెలిపారు. గోల్డ్ మర్చంట్ అసోసియేషన్ సమస్యలు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఒంగోలు గోల్డ్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు సేవా కార్యక్రమాలలో ముందుటారని తెలిపారు. నూతనంగా ఏర్పడిన కార్యవర్గాన్ని బాలినేని అభినందించి శాలువాలతో సన్మానించారు. అనంతరం నూతన కార్యవర్గం బాలినేనిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణ, రాష్ట్ర అధ్యక్షులు కపిల్ వాయ్ విజయ్ కుమార్, చీప్ ఆర్గనైజర్ శాంతిలాల్, ప్రధాన కార్యదర్శి బొమ్మిరెడ్డి శంకర్, ఒంగోలు సంఘ అధ్యక్షులు తాతా ప్రసాదు కార్యదర్శి పేర్ రమేష్ కుమార్. చైర్మన్ దాసర నాణాయణ రావు గారు, స్పీకర్ గ్రంధి చెంచురామారావు, రాష్ట్రం నలుమూలల నుండి అధ్యక్ష కార్యదర్శులు, పాల్గొన్నారు.

ముండ్లమూరులో స్వల్ప భూకంపం భయాందోళనలో ప్రజలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండల కేంద్రమైన ముండ్ల మూరులో ఆదివారం ఉదయం 9:32 నిమిషాల సమయంలో రెండు సెకండ్ల పాటు భూమి స్వల్పంగా కంపించింది. ఆ సమయంలో ఇండ్లలో పెద్ద శబ్దం రావడంతో ఇంటిలో పని చేసుకుం టున్న మహిళలు చిన్నారులు ఒక్కసారిగా ఉలిక్కిపడి పరుగులు తీశారు. గతంలోనూ రెండుసార్లు భూమి కనిపించడంతో తరచూ ఇలాంటి సంఘటనలు జరగడం పట్ల ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు.

రామాలయంలో మద్దిశెట్టి రవీంద్ర ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని ఉమామ హేశ్వర పురం గ్రామంలో శ్రీ ధ్వజ, శిఖర కలస, ఆంజ నేయ, లక్ష్మణ సహిత శ్రీ సీతారామచంద్ర స్వామి ప్రతిష్ట కార్యక్రమంలో దర్శి ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ సోదరుడు దర్శి వైకాపా నాయకులు మద్దిశెట్టి రవీంద్ర పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పాలనలో సకాలంలో వర్షాలు పడి రైతులు అభివృద్ధి చెందుతున్నారు అన్నారు.అందులో భాగంగానే గ్రామస్తులు ఐక్యంగా భక్తి కార్యక్రమాలకు సంఘటితం కావడం సంతోషంగా ఉందన్నారు. రాజకీయాలకు అతీతంగా పాల్గొనడం అభినందనీయ మన్నారు. మద్దిశెట్టి రవీంద్రకు పూజారులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుంకర సునీత బ్రహ్మానందరెడ్డి, మండల సచివాలయ కోఆర్డినేటర్ మేడికొండ జయంతి, వైస్ ఎంపీపీ వేముల పద్మావతి జానకి రామయ్య. ఉమామహేశ్వరపురం సర్పంచి వేముల పద్మ శ్రీనివాసరావు, పసుపు గల్లు సొసైటీ డైరెక్టర్ జిల్లెలముడి శివయ్య, చింతల అంజిరెడ్డి, చింతల కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

టెన్త్ విద్యార్థులకు అభినందనలు తెలిపిన ఎంపీపీ

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : పదో తరగతి పరీక్షల్లో పాస్ అయిన విద్యార్థులందరికీ హనుమం తునిపాడు మండల ఎంపీపీ గాయం సావిత్రి ఆదివారం అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సావిత్రి మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులను ఉద్దేశించి సావిత్రి మాట్లాడుతూ తమ పిల్లలు పాసైన ఫెయిల్ అయిన ఒకలాగే చూడాలన్నారు. అలానే పదోవ తరగతి ఒక్కటే కాదు వారి భవిష్యత్తు అని ఇంకా రాబోయే భవిష్యత్తులో మీ పిల్లలే మీకు ఆధారం అని వారు తెలియజేశారు.అలానే ఇంకా మరెన్నో విషయాలు మీ జీవితంలో రావాలని ఎంపీపీ గాయం సావిత్రి కోరారు.

తైక్వాండో పోటీలలో బెల్ట్ సాధించిన విద్యార్థులకు అభినందన

విశాలాంధ్ర-ఒంగోలు : స్థానిక సీవిఎస్ రీడింగ్ రూమ్ ఆవరణలో ఆదివారం జరిగిన టైక్వాండో బెల్ట్ ఎగ్జామ్ కు అనూహ్య స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో 50 విద్యార్థులు పాల్గొనగాఎస్ ఎం ఎల్ శ్రీనివాస్. యు శ్రీధర్, ఎం నికిత రెడ్డి, జి కార్తీక్, వి కార్తీక్ రెడ్ బెల్ట్ సాధించారు. పి విగ్నేష్, కే సంధ్య పి దేవా రిషిత సాయి కృష్ణ విద్యార్థులు బ్లూ, గ్రీన్ బెల్ట్ సాధించినట్లు నేషనల్ టైక్వాండో ఛాంపియన్, కోచ్ ఎస్ కే కరీముల్లా తెలిపారు.. అనంతరం బ్లాక్ బెల్ట్ సాధించిన విద్యార్థులకు అక్కిరెడ్డి ఎస్ ఎం భాష, బి మురళి, దర్గా చందుభాష సహాయ కోచ్ ఎస్ కే ఆరిఫ్ సెకండ్ డాన్, ఎం ప్రశాంత విద్యార్థులకు సర్టిఫికెట్లు మరియు బెల్టులను అందజేసి అభినందించారు.

బొప్పాయి రైతు కంట తన్నీరు

విశాలాంధ్ర-మర్రిపూడి : అకాల వర్షాలతో బొప్పాయి రైతుల నడ్డి విరిచింది. శుక్రవారం రాత్రి అకాల భారీ వర్షంతో మండలంలోని పొట్టి రెడ్డిపాలెంలో బొప్పాయి తోటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. గ్రామంలోని చంద్రు నరసారెడ్డి నాలుగు ఎకరాల్లో బొప్పాయి సాగు చేశారు. ఇప్పటివరకు దాదాపు రెండు లక్షలు పెట్టుబడి పెట్టి ఖర్చు చేశారు. ఒక్కసారి భారీ వర్షం రావడంతో, తోటలో నీరు చేరి చెట్లు నీట మునిగి నష్టపోయానని, అకాల వర్షం తీవ్ర నష్టాన్ని కలిగించిందని ఆవేదన వ్యక్తం చేశారు.

దిగజారిన టెన్త్ ఫలితాలు

విశాలాంధ్ర-మర్రిపూడి : మర్రిపూడి మండలంలో ఈ ఏడాది పదవ తరగతి ఫలితాలు తల్లిదండ్రులకు నిరాశ మిగిల్చింది. పరీక్షా విధానాల్లో మార్పులు దీనికి కారణమని వారంటున్నారు. సెల్ఫ్ సెంటర్ రద్దు కావడం, జంబ్లింగ్ విధానంలో పరీక్షలు నిర్వహణ వల్ల ఫలితాలు దిగజారినాయని అంటున్నారు. గతంలో కరోనా ప్రభావంతో పాఠశాలలో మూతపడడం సరైన బోధన లేక పోవడం దీని కారణాలని అంటున్నారు. మండలంలో మొత్తం ఐదు ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు ఒక కస్తూరిబా విద్యాలయం ఉన్నాయి. ఈ ఈ ప్రభుత్వ పాఠశాలలో మొత్తం 322 మంది పరీక్షకు హాజరవగా 216 మంది ఉత్తీర్ణులై 67% సాధించారు. మండల కేంద్రమైన ఉన్నత పాఠశాలలో 77.6%, కాకర్ల పాఠశాలలో 75%, శాతం కార్ల పేటలో 69% శాతం సాధించి మండలంలో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు సాధించారని ఎంఈఓ, ఈవి, రంగయ్య తెలిపారు ఏది ఏమైనా ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలలో టెన్త్ ఫలితాలు తక్కువ శాతమేనని తల్లిదండ్రులు అంటున్నారు.

నెల పొంగళ్ల కార్యక్రమంలో జడ్పీటీసీ

విశాలాంధ్ర-తాళ్లూరు: మండలంలోని కొత్తపాలెం గ్రామానికి చెందిన జడ్పిటిసి మారం వెంకటరెడ్డి ఆధ్వర్యం లో వైసిపి నాయ కులు, గ్రామ మహిళలు ఆదివారం గుంటి గంగ అమ్మవారి నెలపొంగళ్ల కార్యక్రమంలో పాల్గొన్నారు. గుంటి గంగ తిరుణాల జరిగి నెల రోజులైన సందర్భంగా కొత్తపాలెం గ్రామం నుండి అత్యధిక సంఖ్యలో వైసిపి నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, భక్తులు జడ్పిటిసి మారం వెంకటరెడ్డి ఆధ్వర్యంలో నెలపొంగళ్లను సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామం నుండి అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని నైవేద్యాలతో గుంటి గంగ దేవాలయం చుట్టూ ప్రదక్షణ చేసి అమ్మవారికి పొంగళ్ళు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వైసిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నేటి నుండి గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం

విశాలాంధ్ర-తాళ్లూరు : మే నెల 8వ తేదీ నుండి జూన్ నెల 11వ తేదీ వరకు మండల కేంద్రమైన తాళ్లూరులోని ప్రభుత్వ గ్రంథాలయం నందు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహించడం జరుగుతుందని గ్రంథ పాలకురాలు వి విజయ కుమారి తెలిపారు. ప్రతిరోజు ఉదయం 8-00 గంటల నుండి 8-30 వరకు కథలు చదవడం, చదివించడం. ఉదయం 8:30 నుండి 10 గంటల వరకు పుస్తకాలు చదవడం .ఉదయం 10 గంటలనుండి 10-10 నిమిషాల వరకు విరామం .10-10 నిమిషాల నుండి 10- 30 వరకు విరామ రివ్యూ నిర్వహించడం, 10-30 నుండి 11 గంటల వరకు కథలు చెప్పడం ,11 గంటల నుండి 12 గంటల వరకు డ్రాయింగ్, పెయింటింగ్స్, డాన్స్ ,స్పోకెన్ ఇంగ్లీష్ చెప్పించడం తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ఈ వేసవి విడిది విజ్ఞాన శిబిరాలలో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదివే విద్యార్థులు, 10 సంవత్సరాల నుండి 15 సంవత్సరాలలోపు విద్యార్థులు పాల్గొని తమ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఆమె తెలిపారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మండలంలోని ఉప్పుగుండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1999-2000 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఆనందోత్సాహాల నడుమ నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు నాటి స్మృతులను నెమరు వేసుకున్నారు. చిన్ననాటి స్నేహితులను ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ఆత్మీయంగా పలకరించుకున్నారు. నాటి ఉపాధ్యాయులు లాలం పున్నయ్య, కె ఎస్ వి ప్రసాదరావు, పిడి సీతాదేవి, రవికాంత్ లను సన్మానించారు. నాడు వారు తమకు విద్యాబుద్ధులు నేర్పడంతోనే నేడు ఉన్నత స్థితిలో ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

వేణుగోపాల స్వామి రథోత్సవం

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు: మండలంలోని ఉప్పుగుండూరు శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణు గోపాలస్వామి కళ్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం స్థానిక తెలగసంఘం రథోత్సవం ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున రథోత్సవంలో పాల్గొన్నారు. యువకులు ఉత్సాహంగా రథం లాగేందుకు పోటీపడ్డారు. అనంతరం బస్టాండ్ సెంటర్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఒంగోలు రూరల్ సీఐ శ్రీనివాస్ రెడ్డి, స్థానిక ఎస్సై ఉయ్యాల హరిబాబు ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థానం ఈవో మీనిశెట్టి శ్రీనివాసరావు, గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాదాసు రాంబాబు, సొసైటీ అధ్యక్షులు ఉప్పుగుండూరు వాసు ప్రసాద్, రాష్ట్ర శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ పేరాల చెన్నకేశవులు, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షులు కొంజేటి సురేష్ బాబు, పెంట్యాల వెంకటేశ్వర్లు ,పెండ్యాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రెండు ఆలయాల్లో హుండీలు చోరీ

విశాలాంధ్ర-దొనకొండ: మండలం లోని చందవరం గ్రామంలో అంకాల పరమేశ్వరీ, పోలేరమ్మ ఆలయాల్లో కానుకల హుండీలు చోరీకి గురయ్యాయి. ఎస్ఐ యం.సైదుబాబు తెలిపిన వివరాల మేరకు...రెండు ఆలయాల్లోని కానుకల హుండీలు ఎత్తుకెళ్ళి పగలకొట్టి నగదు దోచుకుని సుమారు 2 కిమీ దూరంలో చిల్ల చెట్లలో వేశారు. శనివారం ఉదయం గమనించిన స్థానికుల సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరుకుని దొంగతనం జరిగిన తీరు పరిశీలించి, మార్కాపురం క్లూస్ టీమ్‌తో వేలిముద్రలు సేకరించినట్లు ఎస్ఐ తెలిపారు. రెండు హుండీలో ఎంత మొత్తం నగదు ఉందో తెలియదన్నారు. సీసీ ఫుటేజీ సేకరించి గ్రామస్తుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

వరుస దొంగతనాలపై అప్రమత్తంగా ఉండాలి

దొనకొండ: మండలంలో గత వారం రోజులలో జరుగుతున్న వరుస దొంగతనాల కారణంగా ప్రజలు భయాందోళనకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ తెలిపారు. సెలవులకు ఇతర ప్రాంతాలకు వెళ్ళేవారు ఇంటికి తాళం వేసి తమకు సమాచారం ఇస్తే నిఘా పెడతామన్నారు. నేడు అందు బాటులో ఉన్న అలారం లాక్, సీసీ టీవీ వంటి ఆధునిక టెక్నాలజీ పరికరాలతో దొంగల ఆట కట్టించవచ్చన్నారు. విలువైన వస్తువులు, నగదు, బంగారం వంటివి ఇంట్లో కాకుండా భద్రమైన చోట ఉంచుకోవాలన్నారు. ఇప్పటికే గస్తీ పెంచామని, ఎవరూ భయపడాల్సింది లేదని, అనుమానిత వ్యక్తులు కనిపిస్తే తమకు వెంటనే సమాచారం ఇచ్చి సహకరించాలని ఎస్ఐ సైదుబాబు కోరారు.

ఫలితాల్లో అల్లినగరం విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని అల్లినగరం పంచాయతీ యర్రగుంట్ల గ్రామంలో ప్రతీ సంవత్సరంలాగానే ఈ విద్యాసంవత్సరం కూడా కొమరోలు మండలం అల్లినగరం పంచాయతీలోని జడ్పీ హెచ్ హైస్కూల్ విద్యార్థిని 429 మార్కులు 10వ తర గతి అయిన కానగారి శ్రావణి తండ్రి కానగారి.చిన్న శివయ్య అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అల్లినగరం పంచాయతీలోని యర్రగుంట్ల గ్రామం మొదటి స్థానం సాధించింది. పాఠశాల యాజమాన్యం అభినందించారు. ఈ విజయానికి కారకు లైన విద్యార్థినీ విద్యార్థులకు, తల్లితండ్రులకు, ఉపాద్యాయులకు అభినందనలు తెలిపారు.

డాక్టర్ బ్రహ్మనందరెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో డాక్టర్ బ్రహ్మానందరెడ్డి ఒంగోలు కిమ్స్ హాస్పిటల్ వారిచే మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో గుండె సంబంధిత సమస్యలు, కీళ్లు, గర్భకోశ, మూత్ర సంబంధిత వ్యాధులకు వైద్య పరీక్షలు చేశారు. ఈ వైద్య శిబిరానికి కొమరోలు మండల పరిసర ప్రాంతాల నుంచి భారీగా ప్రజలు హాజరయ్యారు. డాక్టర్ బ్రహ్మానందరెడ్డి కిమ్స్ హాస్పిటల్ వైద్యులు రోగులకు వైద్య పరీక్షలు చేసి అనంతరం ఉచితంగా మందులు అందించారు. డాక్టర్ బ్రహ్మానందరెడ్డి ఇప్పటికే గిద్దలూరులో పది రూపాయలకే వైద్యాన్ని అందిస్తూ పేదలకు ఆసరాగా నిలుస్తున్నారు. ఈ వైద్య శిబిరంలో 650 మంది వరకు వైద్య పరీక్షలు చేయించుకున్నట్లు డాక్టర్ బ్రహ్మానందరెడ్డి తెలిపారు. ఉచితంగా కంటికి సంబంధించిన 25 ఆపరేషన్లు,ఎముకలకు సంబంధించిన ఆపరేషన్ లు ఐదు, గుండెకు సంబంధించిన మూడు ఆపరేషన్లు ఉచితంగా చేపిస్తున్నామని అలానే వైద్య శిబిరానికి వస్తున్న రోగుల కొరకు ఉచితంగా అన్నదానాన్ని చేసినట్లు డాక్టర్ బ్రహ్మానందరెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ వైద్యశాల వైద్యులు,సిబ్బంది బ్రహ్మానంద రెడ్డి హాస్పిటల్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టెన్త్ విద్యార్థులకు అభినందనలు తెలిపిన దద్దాల

విశాలాంధ్ర-హనుమంతునిపాడు: పదో తరగతి పరీక్షల్లో పాస్ అయిన విద్యార్థులందరికీ హనుమంతునిపాడు మండల జడ్పీటీసీ డాక్టర్ దద్దాల నారాయణ ఆదివారం ఒక ప్రకటనలో అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా దద్దాల మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులను ఉద్దేశించి నారాయణ మాట్లాడుతూ తమ పిల్లలు పాసైన ఫెయిల్ అయిన ఒకలాగే చూడాలన్నారు.` పదోవ తరగతి ఒక్కటే కాదు వారి భవిష్యత్తు అని ఇంకా రాబోయే భవిష్యత్తులో మీ పిల్లలే మీకు ఆధారం అని వారు తెలియజేశారు. అలానే ఇంకా మరెన్నో విష యాలు మీ జీవితంలో రావాలని జడ్పీటీసీ డాక్టర్ దద్దాల నారాయణ కోరారు.

చెన్నకేశవ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర-హనుమంతునపాడు: మండల పరిధిలోని చిన్న గొల్లపల్లి గ్రామం లో ఉన్న శ్రీదేవి భూదేవి సహిత శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి ఆలయంలో స్వామివారి బ్రహ్మోత్సవాలు సందర్భంగా ఆలయ ధర్మకర్త సానికొమ్ము రామ రాఘవరెడ్డి ఆధ్వర్యంలో గత రెండు మూడు రోజుల నుంచి స్వామివారి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ బ్రహ్మోత్సవాల్లకి ముఖ్య అతిథులుగా పాల్గొన్న కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు మరియు టీటీడీ పాలక మండల సభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్, మరియు మండల ఎంపీపీ గాయం సావిత్రి పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్ధ ప్రసాదములను స్వీకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్ర మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి వారి ఆలయ పునర్నిర్మాణంలో తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానన్నారు. అనంతరం ఆలయ ధర్మకర్త సానికొమ్ము రామ రాఘవరెడ్డి ఎమ్మెల్యేని ఎంపీపీని ఘనంగా శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త రాఘవరెడ్డి బ్రదర్స్ మరియు ఆర్యవైశ్య అన్న సత్ర సంఘ కమిటీ సభ్యులు మరియు వైసీపీ మండల పార్టీ కన్వీనర్ యక్కంటి శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, ఒంగోలు ఏడీఈ గాయం వినయ్ కుమార్‌రెడ్డి, చక్కా రామకృష్ణ, మండల యూత్ నాయకులు భవనం కృష్ణారెడ్డి, మద్ది తిరుపతి యాదవ్,బత్తుల నాగార్జునరెడ్డి, మరియు మండల వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

గరిమెన పెంటలో 10 నుంచి జిల్లా స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని గరిమినపెంట గ్రామంలో ఈ నెల 10వ తేదీ నుంచి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు గుంటి నెహెమియా ఎన్ పోలయ్య డి కళ్యాణ్ ఒక ప్రకటనలో తెలిపారు. విజేతలకు ప్రథమ బహుమతి 20116లను ఏదు బాటితిరుపతయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారుడు టిడిపి నాయకుడుకాశయ్య రెండవ బహుమతి 15 వేల 116 దాత షేక్ నజీర్ మూడో బహుమతి 10116 లను దాత గౌడ్ పేరు రాకేష్ లు అందజేస్తారన్నారు ప్రతి మ్యాచ్కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు ఉంటుందని పోటీల్లో పాల్గొనే జట్లు ఎంట్రీ ఫీజు 500 రూపాయలు ఈనెల తొమ్మిదో తేదీ లోపు చెల్లించాల్సి ఉంటుందని పూర్తి వివరాలకు సెల్ నెంబర్ 9505350217, 9000575169, 9490176532 లను సంప్రదించాలని నిర్వాహకులు తెలిపారు.

పంచాయతీల పట్ల ప్రభుత్వం తీరు మార్చుకోవాలి

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ప్రభుత్వం గ్రామ పంచాయితీలు, స్థానిక సంస్థల పట్ల వ్యవహరిస్తున్న తీరు రాజ్యాంగ విరుద్ధం, అప్రజాస్వామికమని తీరు మార్చుకోవాలని సర్పంచుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జి వీరభద్రాచారి పేర్కొన్నారు. ఆదివారం సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పంచాయితీల నిధులను, హక్కులు, అధికారాలను హరించే విధానాలు విడనాడాలని హితవు పలికారు. స్థానిక సంస్థల ను నిర్వీర్యం చేసే ఆలోచనలు మానుకోకపోతే ఈ ప్రభుత్వం "తన గొయ్యి తానే త్రవ్వుకున్నట్టుగా" అవుతుందన్నారు. పంచాయితీలకు పైసా ఇవ్వకపోగా వేల కోట్ల రూపాయలు ప్రజాధనాన్నిదారి మళ్లించిన తీరు దుర్మార్గమని అన్నారు. వేసవి మంచినీటి ఎద్దడి కి నీరులేక,నిధులు లేక,పట్టించుకొనే నాథుడు లేక గ్రామాలు దాహంతో విల,విలలాడుతున్నాయని అన్నారు.తక్షణమే పంచాయితీల నిధులను తిరిగి జమ చేయాలని వీర భద్రాచారి డిమాండ్ చేశారు. ఈ సమా వేశంలో సర్పంచులు రవిప్రకాష్, రామిరెడ్డి నాగేశ్వరరావు, లాజర్ తదితరులు పాల్గొన్నారు.

బొద్ది కూరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం

విశాలాంధ్ర-తాళ్లూరు : మండలంలోని బొద్దికూరపాడు గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999 - 2000 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివిన విద్యార్థుల పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం కొత్తపట్నం సముద్ర తీరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా 24 సంవత్సరాల క్రితం విద్యను అభ్యసించిన 27 మంది విద్యార్థినీ, విద్యార్థులు గురువులతో కలిసి మమేకమై గత స్మృతులను నెమరు వేసుకుంటూ ఆనంద సాగరంలో మునిగిపోయారు. ఈ సందర్భంగా తమనాటి గురువులైన వివి రమణయ్య, సోషల్ మాస్టారైన ఎస్ అంజిరెడ్డి తదితరుల పాదాలకు వందనాలు నిర్వహిస్తూ వారి ఈ కార్యక్రమంలో ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

డిగ్రీ ఫలితాల్లో 'శ్రీ సరస్వతి' జయకేతనం

విశాలాంధ్ర-ఒంగోలు : నాగార్జున యూనివర్సిటీ విడుదల చేసిన 1వ సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో శ్రీ సరస్వతి డిగ్రీ కాలేజ్, ఒంగోలు., జిల్లా స్థాయిలో అత్యుత్తమ ఉతీర్ణత సాధించి అగ్రసానంలో నిలిచినట్లు కాలేజ్ ఛైర్మెన్ ఎవిరమణారెడ్డి తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను ఆయన అభినందించారు. బిసిఎ గ్రూప్‌లో అవుల రామ తులసి 450 మార్కులకు 434 మార్కులు సాధించి యూనివర్సిటీలో మొదటి స్థానం, ఈర్ల సునీత 450 మార్కులకు 433 మార్కులు సాధించి యూనివర్సిటీలో రెండవ స్థానం సాధించారు. బికాం గ్రూప్‌లో కొడవటి కంటి రూత్ లీన 350 మార్కులకు 321 మార్కులు బిఎస్సీ ఎంఎస్‌సిఎస్ గ్రూప్‌లో 400 మార్కులకు 371 మార్కులు సాధించారు. బిఎస్సీ, ఎంపిసిఎస్ గ్రూపులో 98% ఉత్తీర్ణత, గ్రూపులో 99% ఉత్తీర్ణత, ఎంఎస్‌సిఎస్ గ్రూప్‌లో 96% ఉత్తీర్ణత, ఎంబిసిలో 95%, బిసిఎ గ్రూప్‌లో 98% ఉ త్తీర్ణత బిఎ లో 90% ఉత్తీర్ణత అంతే గాక మాథమాటిక్స్ లో 75 కి 75 మార్కులు 10 మంది, స్టాటిస్టిక్స్ లో 75 కి 75 మార్కులు 5 మంది సాధించారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ డైరెక్టర్స్ గణేష్ రెడ్డి, గంగా శంకర్ రెడ్డి,సిఇఓ వెంకట సురేష్, ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు మండలం పట్టివేప మానుపల్లె గ్రామంలో జర్రి పోతు గురువయ్య వెంకట లక్ష్మమ్మ కుమారుడు గురు ప్రసాద్ మరియు రాజేశ్వరిల వివాహ మహోత్సవ కార్యక్రమానికి గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేశారు. స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.